https://vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు : 08
ఆదివారం / ఫిబ్రవరి 26 / 2023
https://vijayamdaily.com





# "మట్ట" పయనమెటో..?

3లో...

**మనసున్న మారాజుగా నియోజవర్గంలో గుర్తింపు**

**సౌమ్యుడు,వివాద రహితుడిగా ముద్ర**

**వైద్య రంగంలో ఆ కుటుంబ సేవలపై అభిమానం**

**ఒకే ఒక్క ఛాన్స్ నినాదం మట్టాను గట్టేక్కిచేనాలి**

(సత్తుపల్లి-విజయం న్యూస్)

రాజకీయాలు ఆ కుటుంబానికి కొత్తకాదు,సేవ చేయటం ఆ కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్య,ఆఫద అంటే అర నిముషం ఆలోచించని మనస్సు వారిది,అమ్మ,నాన్నల నుండి దయానంద్ రాజకీయ వారసత్వాన్ని అందుకుని, సత్తుపల్లి రాజకీయాలలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాడు.2014 ఎన్నికల్లో వైయస్సార్సీపి పార్టీ నుంచి పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు.

## ఖమ్మం మిర్చి మార్కెట్‌లో ఘర్షణ

2లో...

- కమీషన్ దారుడిపై రైతులుదాడి
- పైసలు తీసుకుని పంటను ఇవ్వకపోవడంతో రైతును ప్రశ్నించిన కమీషన్ దారుడు
- మాటమాట పెరిగి ఘర్షణగా మారిన పంచాయతీ
- ఆగిపోయిన కొనుగోలు



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

రాష్ట్రంలోనే అతిపెద్ద మార్కెట్‌లో ఒక్కటైన మిర్చిమార్కెట్ వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది.. ఎర్రబంగారంగా మారిపోయిన మిర్చి యార్డ్ లో సమస్యల బంగారంగా మారింది.. కమీషన్ దారులకు, రైతులకు మధ్య ఎదో రకమైన వాధనలు, గొడవలు, ఘర్షణలు తరుచు జరుగుతూనే ఉన్నాయి.. గత కొద్ది సంవత్సరాల క్రితం మిర్చిమార్కెట్ లో ఘర్షణ చోటు చేసుకోగా రైతులకు బేడిలు వేసి జైలుకు పంపించిన ఘటన ఎంత సంచలనంగా మారిందో మనందరికి తెలిసింది.. అంతటి పెద్ద ఘటన జరిగిన తరువాత కూడా ఖమ్మం మార్కెట్ లో గొడవలు తగ్గుముఖం పడతాయంటే పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు.. అదే తరహాలో శనివారం ఖమ్మం మిర్చి మార్కెట్ లో ఘర్షణ జరిగింది. కమీషన్ దారుడికి, రైతుకు మధ్య జరిగిన



# ఇస్త్రీ పట్టి..కార్మికుడై

3లో...

**38డివిజన్‌లో పర్యటించిన "పువ్వాడ"..**

**ముమ్మరంగా వాడవాడకు పువ్వాడ కార్యక్రమం**

**మంత్రి పువ్వాడ దృష్టికి పలు సమస్యలు.. తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశం**

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఇస్త్రీ పట్టిన రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కార్మిక అవతారామెత్తాడు. ఇస్త్రీ పనిచేసేవారి కష్టాలను అడిగి తెలుసుకున్నరు. ప్రభుత్వం ఎలాంటి సహాయం చేసిందో..? అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయనకు రుణసౌకర్యం కల్పిస్తామని హామినిచ్చారు. వాడ వాడ పువ్వాడలో భాగంగా సోమవారం రెండో రోజు ఖమ్మం నగరంలోని 38వ డివిజన్ ఖిల్లా లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పర్యటించారు.వాడ వాడ పువ్వాడ కార్యక్రమంలో భాగంగా శనివారం ఖమ్మం నగరంలోని 55వ డివిజన్ బ్యాంక్ కాలనిలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి డివిజన్ లోని ఇంటింటికి నేరుగా వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక నివాస ప్రజలు వివరించిన ఆయా సమస్యలు తక్షణమే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభిని అదేశించారు.

# ఖమ్మం మిర్చి మార్కెట్‌లో ఘర్షణ

**మొదటి పేజీ తరువాయి..**

గొడవ కాస్త మార్కెట్ యార్డ్ కు చుట్టుకుంది. రైతులు, కమీషన్ దారుడి మధ్య వాగ్వాదం కాస్త ఘర్షణకు దారి తీయడంతో కమీషన్ దారుడిపై రైతులు దాడి చేశారు. దీంతో మార్కెట్ లో ఉద్రిక్తత నెలకొంది. పోలీసుల రంగప్రవేశంతో సమస్య సద్దుమనిగినప్పటికి ఖమ్మం మార్కెట్ శనివారం కొనుగోలు నిలిపివేసే పరిస్థితి ఏర్పడింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే అప్పు ఇచ్చిన తన వద్దకు రాకుండా వేరే కమీషన్ దారుడి వద్దకు ఎందుకు వెళ్లావని ప్రశ్నించిన కమిషన్ దారుడికి, రైతుకు మధ్య గొడవ జరిగింది. ఈఘటన ఖమ్మం మిర్చి మార్కెట్ లో శనివారం చోటుచేసుకుంది. ఖమ్మం రురల్ మండలం తీర్థాల గ్రామానికి చెందిన ధర్మసోత్ మదన్ అనే రైతు వద్దే వెంకటేశ్వర్లు అనే కమీషన్ దారుడి వద్ద పంట వచ్చినప్పుడు మీకు పంటను అమ్ముతానని అప్పు తీసుకున్నాడు. శనివారం మదన్ తన మిర్చిని మార్కెట్‌కు తీసుకొచ్చాడు. ఈ మిర్చిని వెంకటేశ్వర్లు వద్దకు తీసుకెళ్లకుండా వేరే కమీషన్ దారుడి వద్దకు తీసుకెళ్లాడు. ఈ విషయం తెలుసుకున్న వెంకటేశ్వర్లు తన వద్ద తీసుకున్న డబ్బు విషయమై రైతు మదన్ ను అడిగాడు. ఈవిషయమై మాటామాట పెరిగి గొడవకు దారి తీసింది. మిర్చిని తన వద్దకు తీసుక రాకుండా వేరే కమిషన్ మార్చంట్ వద్దకు ఎలా వెలతావు అని కమీషన్ దారుడు వెంకటేశ్వర్లు రైతును ప్రశ్నిస్తాడు. దీంతో రైతుకు, కమీషన్ దారుడికి మాటామాటపెరిగింది. కమీషన్



దారుడు నోరు జారడంతో రైతు కమీషన్ దారుడిపై పిడిగుద్దులతో దాడి చేస్తాడు. అంతే కాకుండా కొంత మంది రైతులు, మదన్ గ్రామస్థులు తోడు అవ్వడంతో కమీషన్ దారుడ్ని మార్కెట్లో తరుముకుంటు కొట్టారు. విషయం తెలుకున్న త్రీ టౌన్ పట్టణ పోలీసులు రైతు, కమిషన్ మార్చంట్‌ను స్టేషన్‌కు తరలించారు. కమీషన్ దారుపై దాడి చేయడం అమానుషమని, మార్కెట్లో కొనుగోళ్లు నిలిపివేయాలని కమీషన్ వ్యాపారుల ఆందోళనకు దిగారు. దీంతో చైర్పర్సన్ దోరేపల్లి శ్వేత కల్పించుకొని ఇరువర్గాలతో సంప్రదింపులు జరిపి పోలీస్ స్టేషన్ లో క్షమాపణ చెప్పించారు. కమిషన్ దారులు ఎన్నో అవస్థలు పడి రైతులను ఆదుకుంటూ వ్యాపారం నిర్వహిస్తుంటే కొందరు రైతులు కాలం కలిసి రాక వేసిన పంట చేతికి రాక నష్టాలు బారిన పడడంతో ఎవరికి చెప్పుకోలేక వారి అసహనాన్ని కమిషన్ దారులపై చూపిస్తున్నట్లు వ్యాపార వర్గాలు చెప్పుకొస్తున్నాయి. కానీ రైతులు మాత్రం అందుకు భిన్నంగా చెబుతున్నారు.. జెండా పాటకంటే తగ్గించి పంటను కొనుగోలు చేస్తున్నారని, మరీ ముఖ్యంగా ముందుగానే అప్పు ఇచ్చారని వడ్డీతో తీసుకుంటూనే, చాలా అగ్గువ ధరకే పంటను తీసుకుంటున్నారని, తద్వారా రైతును తీవ్రంగా మోసం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. జెండా పాటకంటే ఎందుకు తగ్గించి కొనుగోలు చేస్తున్నారో ఎవరికి అర్థం కావడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ ధరల తగ్గింపుపై ఎవరు మాట్లాడటం లేదని, ఎవరైనా రైతులు గట్టిగా నిలదిస్తే దాడులు చేస్తున్నారని లేదంటే పంట నాణ్యత పేరుతో పంటను కొనుగోలు చేయకుండా కమీషన్ దారులందరు కుమ్మక్కై రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అయితే ధర తగ్గుదల పెరుగుదల అనేది ఎవరి చేతిలో ఉండదని మార్కెట్ కు రైతులు తీసుకువచ్చే పంట నాణ్యతతో ఉంటే గిట్టుబాటు ధర పలికే అవకాశం ఉందని కమీషన్ దారులు చెప్పడం గమనర్హం. ఇదేమి గమనించకుండా కొంతమంది రైతులను వ్యాపారుల్లోని ఓవర్గం ఇలాంటి ఘటనలు చోటు చేసుకునే విధంగా చర్యలకు పాల్పడుతున్నట్లు సమాచారం. మార్కెట్లో మరల ఈ విధమైన ఘటనలు చోటు చేసుకోకుండా పాలకవర్గం, అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుకుంటున్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన జెడ్పీ చైర్మన్ కోరం

**(ఇల్లెందు,టెకులపల్లి-విజయం న్యూస్)**

బయ్యారం మండలం, కొత్తపేట గ్రామానికి చెందిన మెస్సు రాంబాబు వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య హాజరై నూతన వస్త్రాలు అందజేసి వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యాక్రమంలో వారివెంట సర్పంచులు సంఘం అధ్యక్షుడు పోలెబోయిన వెంకటేశ్వర్లు, నాయకులు భద్రయ్య, తొట్టి అశోక్,రావూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే టేకులపల్లి మండలం, రోళ్ళపాడు గ్రామానికి చెందిన చీమల రామయ్యబిభద్రమ్మ దంపతుల కుమారుని వివాహ వేడుకకు హాజరై నూతన వస్త్రాలు అందజేసి వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యాక్రమంలో వారివెంట బండి సత్యనారాయణ, రావూరి సతీష్, మల్లేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు కోరం శంకుస్థాపన

**(టేకులపల్లి/ఇల్లెందు-విజయం న్యూస్)**

టేకులపల్లి మండలం,ఏర్రాయిగుడెం గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగంగా గ్రామంలో గల అంతర్గత రోడ్ల నిర్మాణం కొరకు జిల్లా పరిషత్ నిధులు ఏడు లక్షల రూపాయలతో మంజూరు చేయబడిన సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య ప్రారంభించారు. .అనంతరం గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు క్రీడల్లో రాణించాలానే గొప్ప ఉద్దేశంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వాలీబాల్ కిట్ల పంపిణీలో భాగంగా ఏర్రాయిగుడేం గ్రామంలో గల క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను అందజేశారు...గ్రామ పంచాయతీలో గల ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, విద్యార్థుల్లో విద్యపై గల నైపుణ్యాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈకార్యాక్రమంలో స్థానిక సర్పంచ్ ఈసం నిర్మల, ఎంపీటీసీ ఊకె రామకృష్ణ, ఉప సర్పంచ్ గుగ్లోత్ మురళి, వార్డు సభ్యులు, నాయకులు ఈది గణేష్, మోకాళ్ళ పొశాలు, బోడా మంగీలాల్, ఈసం అచ్చయ్య, రావూరి సతీష్,సోలం దుర్గారావు, ఊకె ఎర్రయ్య, ఈసం సత్యం, ఊకె బుచ్చయ్య, పాయం లక్ష్మయ్య, ఊకె బజారయ్య, ఈసం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు..



## యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ35 వేల ఆర్థిక సహాయం.



**(సత్తుపల్లి- విజయం న్యూస్)**

సత్తుపల్లి ఎన్టీఆర్ కాలనీకి చెందిన ఖమ్మంపాటి సురేష్ (వంట మేస్త్రి) రక్తం గడ్డకట్టి ఖమ్మం లోని మమత హాస్పిటల్ చికిత్స పొందుతూ ట్రీమెంట్ కి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న విషయాన్ని తెలుసుకున్న యువభారత్ శక్తి ఫౌండేషన్ సోషల్ మీడియా ద్వారా అందరి సహాయ సహకారాలతో 35వేల రూపాయలు చేసి ఫౌండేషన్ ముఖ్య సభ్యులు ఖమ్మం లోని మమత హాస్పిటల్ కి వెళ్లి అతని భార్య మనోహర్అమ్మ కి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ బాధ్యులు మాట్లాడుతూ ట్రీట్మెంట్ చేపించుకోవడానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న సురేష్ కోసం ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.


ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పొ రేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్, సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్.
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్, వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు ఆసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 9346985298,9177450436



# ఇస్త్రీ పట్టి..కార్మికుడై

మొదటి పేజి తరువాయి...

విద్యుత్, త్రాగునీరు, పారిశుధ్యం, డ్రెయిన్లు తదితర సమస్యలను ఉన్నట్లు స్థానికులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అసంపూర్తిగా ఉన్న సైడ్ కాల్వల మరమ్మతులు చేపట్టాలని, అవసరం అయ్యే చోట కొత్త సైడ్ కాల్వలకు ప్రతిపాదనలు సిద్ధం చేయలని అధికారులను మంత్రి సూచించారు. బైపాస్ రోడ్ నాగభూషణం కిరణం వద్ద గల ఇళ్ళ ప్రజలు పలు సమస్యల ను వివరించారు. వంగి ఉన్న విద్యుత్ స్తంబాలు, ప్రమాదకరం గా ఉన్న స్తంబాలు తక్షణమే తొలగించాలని విద్యుత్ అధికారులను అదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపడుతున్న కల్యాణ లక్ష్మీ, షాది ముభారక్, ఆసరా పెన్షన్లు, ఇతర అనేక సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో అందాలనే ప్రజలను నేరుగా కలిసి అడిగి తెలుసుకుంటున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం తరువాత అంత వేగంగా ఖమ్మం దినదినాభివృద్ధి చెందుతోంది అని, ఖమ్మం నగరంలో ప్రజలకు నిత్యావసరం అయిన వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ఏర్పాట్లు చేశామని, ఇటీవలే రూ. 180 కోట్లతో ఖమ్మం మున్నేరు పై తీగల వంతెన నిరణం కొరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, అభివృధిలో వెనుకడుగు వేయకుండా ప్రజలకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి చేయాల్సిన అభివృద్ధిపై మరింత దృష్టి పెడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట నగర్ మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ మల్లీశ్వరి, కార్పొరేటర్లు మోతారపు శ్రావణి, రాపర్తి శరత్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, విద్యుత్ ఏడిఇ రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# ప్లీనరి నిర్ణయాలతో కాంగ్రెస్ బలోపేతం

## క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ వైపు యువత మహిళలు సైతం అదే బాటలో...

## సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జావేద్

**ఖమ్మం/రాయపూర్, ఫిబ్రవరి 25(విజయం న్యూస్):**

మహిళలకు యువతకు పెద్ద పీట వేయాలని రాయపూర్ లో జరిగిన ప్లీనరిలో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయంతో అత్యంత సంతోషాన్ని కలిగించిందని ఖమ్మం సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జావేద్ అన్నారు. ప్లీనరీలో రాజనీతి, ఆర్థిక, మహిళల, యువతకు పార్టీ పదవుల్లో 50 శాతం ప్రాధాన్యతపై నిర్ణయం తీసుకోవడం అత్యంత ముదావహమని ఆయన చెప్పారు. ఈ నిర్ణయం వల్ల కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం అవుతుందని చెప్పారు. యువత, మహిళలు కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తారనే నమ్మకాన్ని వెలిబుచ్చారు. కాగా, ఇదే సమయంలో .. అత్యంత క్లిష్టపరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ సారథ్య బాధ్యతలు చేపట్టి రెండుసార్లు పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకువచ్చిన సోనియమ్మ రాజకీయాలనుంచి వైదొలగుతానని చేసిన ప్రకటన అత్యంత బాధాకరమని మహమ్మద్ జావేద్ చెప్పారు. రాయ్ పూర్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ప్లీనరిలో పాల్గొన్న వివిధ రాష్ట్రాల ప్రతినిధులతో కలిసి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాల దుర్గాప్రసాద్, ఖమ్మం నగర అధ్యక్షులు టీపీసీసీ సభ్యులు మహమ్మద్ జావిద్ పాలేరు నియోజకవర్గం టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు, పుచ్చకాయల వీరభద్రం, వడ్డే నారాయణరావు, రాందాస్ నాయక్, సున్నం నాగమణి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ గౌడ్, ఇంకా ఖమ్మం ఎనిమిదో డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు, ఖమ్మం నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఏలూరి రవి తదితరులు పాల్గొన్నారు




# మట్టా" పయనమెటో..?

మొదటి పేజి తరువాయి...

ఆనాటి నుండి ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల కష్ట,సుఖాలలో పాలుపంచుకుంటూ ప్రతి ఇంటిలో తన ముద్రను వేసుకుంటున్నారు. దాదాపు పది సంవత్సరాల నుండి పదవులున్నా,లేకున్నా అందే అకుంఠిత దీక్షతో, తనని నమ్మిన నాయకులు,కార్యకర్తల కోసం,తాను నమ్మిన పార్టీ కోసం అహర్నిషలు శ్రమించారు. బి ఆర్ ఎస్ పార్టీలో అడుగడుగా అవమానాలు ఎదురైనా ఏదో ఒక మూలన ఉన్న చిన్న ఆశతో అనునిత్యం పార్టీ కోసం పనిచేశాడు, కష్టపడ్డాడు. కానీ పార్టీలో ఎటువంటి గుర్తింపు లేకపోవడం, పదవులు రాకపోవడంతో అసంతృప్తిగా ఉన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తనకు జరుగుతున్న అవమానాలను తాను భరిస్తున్నా తనను నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలు ,ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత రావటంతో ఏమి చేయాలో పాలు పోనీ పరిస్థితులలో డాక్టర్ మట్టా దయానంద్ రాజకీయ భవిష్యత్తును ప్రస్తుతం అంధకారంలో ఉంచారు. ఈ సందర్భంలో ప్రజలు గత కొన్ని రోజులుగా డాక్టర్ మట్టా దయానంద దారెటూ అంటూ ప్రశ్నించుకుంటున్నారు. మరికొందరైతే దయానంద్ ఈ పార్టీలోకి పోతే గెలుపు పక్క అంటూ లెక్కలు వేస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో ఆయన,లేదా ఆయన సతీమణి డా.మట్టా రాగమయిలు ప్రజాక్షేత్రంలో ఉంటూ పట్టు సాధించి, గెలుపొందాలనే లక్ష్యంతో, ప్రజల్లో నిరంతరం తిరుగుతూ ప్రజల కష్ట,సుఖాలలో పాలు పంచుకుంటున్నారు. ఒకే ఒక్క ఛాన్స్ అంటూ డాక్టర్ దయానంద్ ఈసారి ప్రజల్లోకి వెళ్లి తన గెలుపును పక్కా చేసుకోవాలని తాను గెలిస్తే పేద ప్రజలకు ఏమి చేస్తాడో చెప్పి మరి చేస్తాడని ఆయన అనుచరులు గంటాపదంగా చెప్పుకుంటున్నారు.



ఇప్పటికే పలు రాజకీయ పార్టీల అదినేతలు ఆహ్వానించినప్పటికీ, ఇప్పుడున్న రాజకీయ సమీకరణాల దృష్ట్యా ఆయన ఆచి, తూచి అడుగులు వేస్తున్నారు. మాజీ ఎంపీ పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడుగా వ్యవహరిస్తున్న డాక్టర్ దయానంద్, ఖమ్మం జిల్లాలో రాజకీయ సమీకరణాల అనుసరించి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, వైయస్సార్ టీపి, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అడుగుజాడల్లో నడిచి సత్తుపల్లి నియోజకవర్గంలో తమ సత్తా చాటుకునేందుకు విశేష కృషి చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం, సత్తుపల్లి నియోజకవర్గంలో తమ సామాజిక వర్గంతో పాటు ఆయన సతీమణి సామాజిక వర్గం ఓట్లతోపాటు ముస్లిం మైనార్టీ, పేద ప్రజల్లో ఎక్కువ ఆదరణ గల నాయకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న నేతగా చెప్పుకోవచ్చు, రాబోయే ఎన్నికల్లో మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీలో చేరి సత్తుపల్లి అసెంబ్లీ స్థానాన్ని కైవసం చేసుకోవాలని ఇప్పటికే ఏర్పాట్లు చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం, సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి లో వరుసగా మూడు ఓటమిల చవి చూడటంతో, నాలుగో సారి బలమైన అభ్యర్థిని రంగంలో దించి ఖమ్మం జిల్లాలో కంచుకోటగా ఉన్న సత్తుపల్లి నియోజకవర్గాన్ని కైవసం చేసుకోవాలని చూస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఆలోచనలో ఉన్నట్లు వ సమాచారం, రాబోయే ఎన్నికల్లో డాక్టర్ దయానంద కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తే, ప్రస్తుత ఎమ్మెల్యేకి గట్టి పోటీ తప్పదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో ప్రతి మండలంలో నాలుగైదు సార్లు పర్యటించి, గడప,గడపను తాకారు దయానంద్, రాబోయే ఎన్నికల్లో సత్తుపల్లిలో దయానంద్ సత్తా చాటాలనే కృతనిశ్చయంతో ఉన్నట్లు, ఈసారి సత్తుపల్లి నియోజకవర్గంలో డాక్టర్ మట్టా దయానంద్ తన ఉనికిని కాపాడుకుంటూ, తన తల్లిదండ్రులు తనకిచ్చిన రాజకీయ వారసత్వాన్ని జెండా ఎత్తి నిలబెడతారని అటు ప్రజలు ఇటు ఆయన అభిమానులు గట్టిగానే చెప్పటం విశేషం.

# గిరిజనుల సమగ్రాభివృద్ధి కేసీఆర్ బాధ్యత

## తండాలు గూడాలను పంచాయతీలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ దే

## గిరిజనులందరికీ పోడు పట్టాలు

## గిరిజనులకు ఆత్మగౌరవానికి అండగా బిఆర్ఎస్

## తెలంగాణ గిరిజన సంఘం మహాసభకు హాజరైన ఎమ్మెల్యే రాములు నాయక్

**కారేపల్లి ఫిబ్రవరి25 (విజయం న్యూస్):**

కారేపల్లి మండల కేంద్రం వైయస్ఎన్ గార్డెన్ నందు తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన మహాసభలకు ముఖ్యఅతిథిగా వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల సమగ్ర అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పాటుపడుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ సారథంలో హైదరాబాద్ నడి బోడ్డున సేవాలాల్ మహారాజ్, కొమరం భీం భవనాలు నిర్మించి గిరిజనులైన బంజారాల ఆదివాసుల ఆత్మగౌరవ ప్రతికను నిర్మించారు అన్నారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపిస్తున్న తెలంగాణలోని గిరిజన బిడ్డలకు అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో పది శాతం రిజర్వేషన్ నుంచి వారికి అన్ని రంగాలలో గిరిజనులను ప్రోత్సహిస్తున్నరని అన్నారు. 10 శాతం రిజర్వేషన్ తెలంగాణ ప్రభుత్వం ఇవ్వటం వల్ల గిరిజన యువతీ యువకులకు ఎన్నో ఉద్యోగాలు అవకాశాలు లభించిందని 10 శాతం రిజర్వేషన్ ప్రకటించి గిరిజన బిడ్డలను ఆదుకున్న ఆ మహానీయుడు సీఎం కేసీఆర్ కి యావత్ గిరిజన జాతి రుణపడి ఉండాలని, అదేవిధంగా గిరిజన తండాల గ్రామాలను పంచాయతీలుగా చేసి గిరిజనుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతున్న సరే సీఎం కేసీఆర్ గిరిజన బిడ్డల మీద అభిమానంతో పంచాయతీలను చేశారని అన్నారు. మనం ఎంత కష్టపడైనా సరే మన పిల్లలకు ఉన్నత చదువు చెప్పించాల్సిన బాధ్యత మనపై ఉందని, అదే వారికి మనం ఇచ్చే బహుమతి అదేనన్నారు. గిరిజన బిడ్డల చదువు కొరకు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల వసతులతో గురుకుల పాఠశాల హాస్టల్ ఏర్పాటు చేసింది అన్నారు. భవిష్యత్తులో కూడా గిరిజనులకు బిఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ అండదండలు ఉంటాయని అన్నారు.



-ఎంపిటిసి మూడ్ జ్యోతి భర్తను

### పరామర్శించిన ఎమ్మెల్యే రాములు నాయక్

ఉసిరికాయలపల్లి ఎంపిటిసి మూడ్ జ్యోతి భర్త మూడ్ మోహన్ ఇటీవల అనారోగ్యంతో ఖమ్మంలో ఆస్పత్రిలో చికిత్స పొంది, తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకోవడంతో, వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నా వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హక్కులకు మోడి అడ్డు

## పోడు పట్టాల పండగ చేసుకుందాం- వైరా ఎమ్మెల్యే రాములునాయక్

## తండాల అభివృద్ధికి ప్రత్యేక బోర్డు ఉండాలి

## పోరాటపటిమగల సంఘం టీజీఎస్

## పోరాటాలతోనే సాధించాం... సాధించుకుందాం- టీజీఎస్ నేత రమావత్ శ్రీరాంనాయక్




**కారేపల్లి ఫిబ్రవరి25 (విజయం న్యూస్):**

గిరిజన సమస్య పరిష్కారమే ఏజెండాగా గిరిజన సంఘం అవిర్భవం జరిగిందని ఎన్నో లాఠీ దెబ్బలు, నిర్భాంధాలు ఎదుర్కొని చాలా సమస్యలు పరిష్కారం సాధించుకున్నామని, పాలకుల నిర్భాంధాలకు తగ్గేది లేదని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ శ్రీరాంనాయక్ అన్నారు. తెలంగాణ గిరిజన సంఘం(టీజీఎస్) ఖమ్మం జిల్లా మాహాసభ కారేపల్లిలో శనివారం అట్టహాసంగా జరిగింది. బానోత్ బాలాజీ అధ్యక్షతన జరిగిన మహాసభలో రమావత్ శ్రీరాంనాయక్ మాట్లాడుతూ 20 సంవత్సరాల పోరాట ఫలితంగా పోడుహక్కులు సాధించుకుంటున్నామని, హక్కుల కోసం దేశద్రోహం కేసులు, నెలల తరబడి జ్కెలులో మగ్గిన చరిత్ర తెలంగాణ గిరిజన సంఘం నేతలదన్నారు. పోడు కోసం పోరాటం చేస్తున్న పేదల పక్షాన నిలిచి వారికి అండగా నిలిచిందన్నారు. తండాలను పంచాయతీలుగా చేయాలని గిరిజన సంఘం పోరాడిరదని, నూతన తండా పంచాయతీ ఒకదానికి రూ. 5 కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తండాల అభివృద్ధికి కర్ణాటక రాష్ట్ర తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రంలోని బీజేపీ గిరిజనులకు చేసింది ఏమి లేదన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టటానికి గద్దలాగా వాలుతుంటారన్నారు.

**- పోడు పట్టాల పండుగ చేసుకుందాం - వైరా ఎమ్మెల్యే రాములు నాయక్..**

తెలంగాణ గిరిజన సంఘం పోరాట పటిమగల సంఘమని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ కొనియాడారు. గిరిజన సంఘం మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పోడు హక్కుల కోసం గిరిజన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. గిరిజన బాధలు తెలిసిన నేత కేసీఆర్ పోడుకు హక్కు కల్పించటానికి పూనుకున్నారని త్వరలో అన్ని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పోడు పట్టాల పండుగ చేసుకుందామన్నారు. పోడుకు హక్కులిచ్చి గిరిజనులు ఆశీర్వాదంను సీఎం కేసీఆర్ తీసుకుంటారన్నారు. గిరిజన జాతీ ఐక్యతతోనే పటిష్టం అవుతుందన్నారు. గిరిజన హక్కులకు మోడీ అడుగడుగున అడ్డు పడుతున్నారని విమర్శించారు. అటవీ హక్కుల దక్కకుండా అటవీ సంరక్షణ నిమావళి తీసుకవస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు అమోదించకుండా అడ్డుచెప్పుతుందని ఆక్షేపించారు. 33 గిరిజన తెగులు కలిసి వేదిక పంచుకుందామని, కలహించుకుంటే హక్కులు హరించబడతాయన్నారు. గిరిజన రక్షణకు ఉన్న చట్టాలను దుర్వినియోగం చేసి సమాజానికి చులకన కావద్దని హెచ్చరించారు. పోడు సాగు చేస్తున్న గిరిజనేతరులు ఎవరు ఆద్కెర్య పడవద్దని వారికి ముఖ్యమంత్రి కేసీఆర్ భరోసా ఇస్తున్నారన్నారు.

**- ప్రభుత్వ హామీలు అమలు చేయాల్సిందే - గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం..**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిందేనని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రంనాయక్ డిమాండ్ చేశారు. గిరిజన సంఘం జిల్లా 3వ మహాసభలో తీర్మాణాలను అయన ప్రవేశ పెట్టారు. జిల్లా పునర్విభజన సందర్భంగా ఖమ్మం జిల్లాకు ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటుకు సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారన్నారు. దానిని వెంటనే అమలు చేయాలని, చేయించాల్సిన బాధ్యత గిరిజన ప్రజాప్రతినిధులు తీసుకోవాలని కోరారు. ఐటీడీఏ లేక జిల్లా గిరిజనులు సంక్షేమ పధకాలకు దూరం అవుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యతోనే గిరిజన జాతీ మనుగడ ఆధారపడి ఉందని, ఏజన్సీలో అశ్రమ పాఠశాలల్లో అనేక పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు వాటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఏజన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజనుల ఉపాధీ ముడిపడి ఉన్న బయ్యారం ఉక్కు పరిశ్రమపై కేంద్రం మాట మార్చిందని, రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు పూనుకోవాలని కోరారు. గిరిజన యువతకు ఉపాధి మార్గాలను చూపే ట్రెకార్ రుణాలు మంజూరైనా యూనిట్లు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మండలంలో 30 పడకల ఆసుపత్రి, ఇండ్లు లేని పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, మండల కేంద్రాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ఏర్పాటు చేయాలని కోరారు.

**-గిరిజన సంప్రదాయ నృత్యంతో ర్యాలీ**

తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా 3వ మహాసభ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ ఆకట్టుకుంది. కారేపల్లిలోని మండల కార్యాలయాల నుండి గిరిజన సంప్రదాయ నృత్యాలు, డప్పు దరువులతో ర్యాలీ కొనసాగింది. ర్యాలీ ముందు గిరిజన సంఘం నేతలు ప్రజలకు అభివాదం చేస్తూ సభ ప్రాంగనం వరకు కదిలారు. మహాసభలో గిరిజన సంఘం జిల్లా ఇంచార్జీ బండి రమేష్, రైతు సంఘంరాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్, మాజీ వైరా ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, సర్పంచ్‌లు బానోత్ బన్సీలాల్, హలావత్ ఇందిరాజ్యోతి, కుర్సం సత్యనారాయణ, బానోత్ కుమార్, గుగులోత్ పద్మామంగ్యా, బిజ్జా రాము, కల్తి భద్రమ్మ, మొగిలి ఆదినారాయణ, గిరిజన సంఘాల నాయకులు దారావత్ సైదులు, అజ్మీర శోభన్‌నాయక్, వజ్జా రామారావు, వ్యసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు, సీఐటీయు కన్వీనర్ కే.నరేంద్ర, పోడు సంఘం నాయకులు పాసిన్ని నాగేశ్వరరావు, కేపీపీఎస్ నాయకులు తలారి దేవప్రకాశ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, అజ్మీర వీరన్న, అడ్డగోడ ఐలయ్య, వైఎస్ఆర్‌టీపీ నాయకులు ధర్మసోత్ రామునాయక్, భూక్యా దేవిలాల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# సకల సౌకర్యాలతో కార్పొరేట్‌కి ధీటుగా ప్రభుత్వ విద్య

- విడతల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలు ఆధునీకరణ.. నాణ్యమైన విద్య
- రూ.16.92 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి పువ్వాడ



**(అశ్వారావుపేట విజయం న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మన ఊరు- మనబడి -మన బస్తీ-మన బడి కార్యక్రమం మంచి ఫలితాలు అందివస్తున్నాయని, సకల సౌకర్యాలతో కార్పొరేట్‌కి ధీటుగా ప్రభుత్వ విద్యాను ప్రతి పేదవాడికి అందిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలోని అచ్చుతాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.16.92 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మచ్చా నాగేశ్వరరావు తో కలిసి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు..తదుపరి సరస్వతి తల్లి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి పువ్వాడ మాట్లాడారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలు ఆంగ్ల మాధ్యమం లో చదవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశపడతారని అలాంటి వారి కోరికను రాష్ట్ర ప్రభుత్వం పరిగణంలోకి తీసుకుని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేసి ఆయా పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన, ఉన్నత ప్రమాణాలతో విద్య ను అందించాలని ముఖ్యమంత్రి కేసీఅర్ నిశ్చయించుకున్నారని అన్నారు. ఆయా పాఠశాలల్లో టాయిలెట్స్ నిర్మాణం, తాగునీటి వసతి కల్పన, అవసరమైన మరమ్మతులు, విద్యుత్తు సౌకర్యం, ఫర్నీచర్, గ్రీన్ చాక్‌పీస్ బోర్డుల ఏర్పాటు, ప్రహరీగోడలు, అదనపు తరగతి గదులు, డైనింగ్‌హాళ్ల నిర్మాణం, పెయింటింగ్, డిజిటల్ విద్యకు అవసరమైన ఏర్పాట్లు తదితర కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ పథకం కింద తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 1,240 ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ రకాల సదుపాయాలు కల్పించడం జరిగిందని, విడతల వారీగా ఎంపిక చేసిన అన్ని పాఠశాలలో పూర్తి స్థాయి సకల సదుపాయాలు కల్పించి కార్పొరేట్ కి ధీటుగా విద్యను అందిస్తామన్నారు. మొదటి విడతలో రూ.3,497.62 కోట్లు వెచ్చించి, 9,123 స్కూళ్లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 12 అంశాలతో ప్రాతిపదికగా తీసుకుని స్కూళ్లను ఎంపిక చేశామన్నారు. రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క పాఠశాలలో పూర్తి స్థాయిలో అన్ని సౌకర్యాలతో ఉన్నత స్థాయిలో విద్యను ప్రతిఒక్కరికీ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఎల్.ఎ మెచ్చా నాగేశ్వరరావు తోపాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మార్చి 6 వరకు 30 పోలీస్ యాక్ట్ అమలు: పోలీసు కమిషనర్

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఫిబ్రవరి 27వ తేదీ నుండి 2023 మార్చి 6 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆంక్షలు అమలుల్లో వున్నందున అనుమతి లేకుండా ఎలాంటి సభలు, ర్యాలీలకు, సమావేశాలు నిర్వహించరాదని సూచించారు. గుంపులుగా తిరగటం నిషేధం వున్న నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు . ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 30 పోలీసు యాక్ట్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు.

## డీజేలకు అనుమతి లేదు

నివాస, వాణిజ్య ప్రాంతాలలో, బహిరంగ ప్రదేశాలలో పగటి, రాత్రి సమయాలలో పరిమితులకు మించి శబ్దాన్ని ఉత్పత్తి చేస్తున్న డీజే లతో ఊరేగింపులు చేస్తూ..పిల్లలు, వృద్ధులు, రోగులు మరియు విద్యార్థులు, సాదారణ ప్రజలకు,తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్న డీజే లకు అనుమతి లేదని తెలిపారు. ఈ ఉత్తర్వును ఉల్లంఘించిన వారిపై మెట్రోపాలిటన్ సిటీ పోలీస్ యాక్ట్, 2016 ఐపిసి 188, యూ/ఎస్ 76 శిక్షకు బాధ్యత వహిస్తారని తెలిపారు.



# ప్రజల విశ్వాసం కోల్పోయిన కెసిఆర్..

**చంద్రుగొండ ఫిబ్రవరి 25( విజయం న్యూస్):** తెలంగాణ అభివృద్ధి,ఎన్నికల హామీ అమలులో సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల విశ్వాసం కోల్పోయారని మాజీ ఎంపీ పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి లో ఏర్పాటుచేసిన క్యాంప్ ఆఫీస్ లని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఏమీ అభివృద్ధి చేశారో సీఎం కేసీఆర్, కేటీఆర్ ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. పదవులు లేకున్నా నన్ను నమ్ముకున్న ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కష్టాల్లో ఉన్న ప్రజల ఆదుకునేందుకే నియోజకవర్గ కేంద్రాల్లో క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల స్టంట్ కోసమే కెసిఆర్ హామీలు మొక్కుబడిగా అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు. 2018 ఎన్నికల మేనిఫెస్టోలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని ఆ ఎన్నికలలో నిరుద్యోగుల యువతి, యువకులను మోసం చేసిన ఘనత కూడా కెసిఆర్ దై అన్నారు. పోడు వ్యవసాయం చేసుకునే పోడు రైతులకు ఎన్నికలు వస్తున్నాయని పోడు రైతులు పోడు పట్టాలు ఇస్తానని, కల్లబొల్లి హామీలు కురిపిస్తున్నారు. పోడు సాగు చేసుకునే గిరిజనలు, గిరిజనేతురులు కి కూడా పోడు భూములు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ పార్వతి, వైస్ ఎంపీపీ నరుకుల్ల సత్యనారాయణ జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, గానుగపాడు సొసైటీ చైర్మన్ చెవుల చంద్రావు,జిల్లా నాయకులు మువ్వ విజయబాబు, తుళ్లూరు బ్రహ్మయ్య, నియోజకవర్గ ఇన్చార్జ్ జారే ఆదినారాయణ, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, సారేపల్లి శేఖర్, మాలోత్ బోజ్జా నాయక్, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, సొసైటీ డైరెక్టర్లు,తదితరులు పాల్గొన్నారు




# హంగు ఆర్భాటం లేని సాదాసీదా ఎమ్మెల్యే

## - అందరితో కలిసి భోజనం
## - ఎమ్మెల్యే రాములు నాయక్



**కారేపల్లి ఫిబ్రవరి25 (విజయం న్యూస్):** ప్రస్తుత రోజుల్లో చిన్నచిన్న లీడర్లే పది మంది కార్యకర్తలను ఉంచుకుని హడావుడి చేస్తుంటారు. అలాంటిది ఓ నియోజకవర్గానికి ఎమ్మెల్యే అయినప్పటికీ ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా సాదాసీదాగా జీవనం సాగిస్తుంటారు. కారేపల్లి పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ తన పర్యటనలను ముగించుకొని వెళ్తున్న క్రమంలో కారేపల్లి క్రాస్ రోడ్ నందు గల ముత్తమ్మ హొటల్ లో సామాన్యుల తీరుగా ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా, శనివారం అందరితో కలసి భోజనం చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నా కూడా ఎప్పుడూ సామాన్య ప్రజలతో మమేకమవ్వడమే ఆయన వ్యక్తిత్వం. ఆయన ఎప్పుడూ సామాన్యుడిలా అందరికీ కలిసి పోవడమే ఆయనకు ఇష్టం. ఈ సందర్భంగా మంచి భోజనం అందించిన హొటల్ నిర్వాహకులను ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, సర్పంచ్ బాణోత్ కుమార్, సొసైటీ డైరెక్టర్ మర్కకట్ల రోశయ్య, నాయకులు అడపా పుల్లారావు, దాము, మీడియా కన్వీనర్ రాంకిషోర్ నాయక్, యూత్ ఉపాధ్యక్షుడు బాణోత్ కోటి, నాయకులు తదితరులు ఉన్నారు.



# సమాజంలో విద్యకు ఎంతో ప్రాధాన్యత

**- ఖమ్మం హార్టికల్చర్ ఆఫీసర్, పూర్వ విద్యార్థి గుడిమళ్ళ సందీప్ కుమార్**

**ఏన్కూరు, ఫిబ్రవరి 25 (విజయం న్యూస్)**

నేటి సమాజంలో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని , చదువు వల్లనే సమాజంలో గౌరవం వస్తుందని ఖమ్మం హార్టికల్చర్ ఆఫీసర్, పూర్వ విద్యార్థి గుడిమళ్ళ సందీప్ కుమార్ అన్నారు. గురుకుల కళాశాలలో శనివారం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థుల వీడ్కోల సభ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన విద్యార్థులకు మోటివేషన్ ఉపన్యాసాన్ని ఇచ్చారు. చిన్ననాటి నుండే లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించాలని కోరారు. చిన్ననాటి నుండే నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు సూచించిన సన్మార్గంలో ప్రయాణించి ఉత్తమ పౌరులకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ డి. శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ స్వప్న, ఉపాధ్యాయులు వేము రాజు, డిప్యూటీ వార్డెన్ శిల్ప తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలలో అలరించారు.

# వైద్య విద్యార్థి మృతి-పలువురి సంతాపం

**ఏన్కూరు, ఫిబ్రవరి 25 (విజయం న్యూస్)**

ఏన్కూరు మండలం భగవాన్ నాయక్ తండాకు చెందిన బానోత్ నవీన్ కుమార్ (23) శనివారం మృతి చెందాడు. నవీన్ కుమార్ విజయవాడలో నీ



మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. నవీన్ కుమార్ మృతితో భగవాన్ నాయక్ తండలో విషాదం అలుముకుంది. కుమారుడి మృతితో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. మృతుడి తల్లి మాధవి గతంలో ఏన్కూరు ఎంపీపీగా పనిచేశారు. తండ్రి రామారావు బిఆర్ఎస్ మండల నాయకుడిగా పనిచేస్తున్నాడు. నవీన్ కుమార్ విజయవాడలోని తన గదిలో పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. మృతికి గల వివరాలు తెలియాల్సి ఉంది. శనివారం సాయంత్రం మృతదేహాన్ని స్వగ్రామమైన భగవాన్ నాయక్ తండాకు తీసుకువచ్చారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే రాములు నాయక్, మాజీ ఎమ్మెల్యేలు మదన్ లాల్, డాక్టర్ చంద్రావతి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల్ని ఓదార్చారు.

# మీ సేవలకు సలాం ఇన్స్పెక్టర్ సార్

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్దులు చదువులో అగ్రగామిగా ఉండాలి

## - ఎస్సై పి. రామారావు



**కారేపల్లి ఫిబ్రవరి25 (విజయం న్యూస్):** ప్రబుత్వ పాటశాలలో పదవ తరగతి విద్యనభ్యసించే విద్యార్థులు అగ్రగామిగా ఉండాలని కారేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ పుష్పాల రామారావు అన్నారు. శుక్రవారం కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో కారెపల్లి మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చీమలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయాల్లో పదవ తరగతి చదివే విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ సహకారంతో స్టడీ మెటీరియల్ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భముగా మాట్లడుతూ ప్రభుత్వ పాటశాలల విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్ ను సద్వినియోగము చేసుకొవాలని రానున్న నెలరోజులు చాల కీలకమని ఏకాగ్రతతో చదివి మంచి గ్రేడింగ్ సాధించాలని ప్రభుత్వ పాటశాలలో చదివి విద్యార్థులకు ఎప్పుడు అండగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భముగా ఆయా స్కూళ్లలో పదవతరగతి చదువుతున్న 150మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందచేసారు. ఈ కార్యక్రమములో ఆయ పాఠశాలల ఉపాద్యాయులు పాల్గొన్నారు .

# ఎంపీ నామ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

**ఏన్కూరు, ఫిబ్రవరి 25 (విజయం న్యూస్)**

మండల పరిధిలోని టీ.ఎల్ పేట గ్రామంలో అనారోగ్య బాధిత కుటుంబాలకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నాగేశ్వరరావు సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కోపల శ్యామల, నాయకులు నామ వెంకయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు వీరభద్రం నాయక్, వైస్ ఎంపీపీ పాశం శ్రీనివాసరావు, ఏన్కూరు ఉపసర్పంచ్ వేముల రమేష్, తాళ్లూరి అప్పారావు, మాదినేని అశోక్, గ్రామీణ వైద్యులు కోపేల రామారావు, జయరాజు, పంతగాని నరేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# హస్తం గుర్తు పేదలకు నేస్తం

## ఇల్లెందులో హాత్ సే హాత్ కార్యక్రమంలో డాక్టర్ జి రవి



**(ఇల్లెందు -విజయం న్యూస్)**

ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్, భద్రాచలం శాసనసభ్యులు పొడెం వీరయ్య ఆదేశాల మేరకు ఇల్లందు నియోజకవర్గంలోని ఇల్లందు పట్టణంలో శనివారం హాత్ సే హాత్ జోడో పాదయాత్ర కార్యక్రమాన్ని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్. జి.రవి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్థానిక 4,5,6,7 వార్డులలో పాదయాత్ర నిర్వహించి స్థానిక ప్రజలను కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా భారత్ జోడో పాదయాత్రలో భాగంగా నేత రాహుల్ గాంధీ సందేశాన్ని, రాహుల్ గాంధీ వరంగల్ సభలో రైతుల మేలుకొరకు తీసుకున్న వరంగల్ డిక్లరేషన్ కరపత్రాలను స్థానిక ప్రజలకు అందించి, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే తీసుకున్న నిర్ణయాలు అయినటువంటి ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేద ప్రజలకు సొంత ఇంటి కల కోసం వారికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం, ఆరోగ్యశ్రీ పథకాన్ని విస్తరింపజేసి ఐదు లక్షల వరకు ఖర్చు ప్రభుత్వమే భరించి పేద ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందించడం, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ ,ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, మహిళలకు పావల వడ్డీ రుణాలు తదితర సంక్షేమ పథకాల గురించి వారికి వివరించడం జరిగింది. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీని అందరూ ఆదరించి ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వామ్యం కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జీవి భద్రం, వాసుదేవ్, పట్టణ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లింగంపల్లి శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగరాజు, బిసి సెల్ అధ్యక్షులు ఆనంద్, ఐఎన్టియుసి నాయకులు వెంకట నారాయణ, లక్ష్మణరావు, వర్మ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జగన్నాథం, ఈశ్వర్ గౌడ్, పసిక తిరుమల్, బాణాల శ్రీనివాసరావు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు జ్యోతి, చెంచమ్మ వెంకటలక్ష్మి, రమేష్, సోను, అరవింద స్వామి, రవి, పాష ,ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు, యువతకు 50శాతం ప్రాధాన్యత నిర్ణయంపై హర్షం

### ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నేతల్లో సంతోషం




**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

రాజనీతి, ఆర్థిక, మహిళల, యువతకు పార్టీ పదవుల్లో 50 శాతం ప్రాధాన్యతపై నిర్ణయం తీసుకోవడం అత్యంత సంతోషకరమని, యువత, మహిళలు దేశానికి వారదులని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గప్రసాద్ అన్నారు. అత్యంత క్లిష్టపరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ సారథ్య బాధ్యతలు చేపట్టి రెండుసార్లు పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకువచ్చిన సోనియమ్మ రాజకీయాలనుంచి వైదొలగుతానని చేసిన ప్రకటన అత్యంత బాధాకరమన్నారు. రాయ్ పూర్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ప్లీనరిలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం నగర అధ్యక్షులు టీపీసీసీ సభ్యులు మహమ్మద్ జావిద్, పాలేరు నియోజకవర్గం టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు, పుచ్చకాయల వీరభద్రం, వడ్డే నారాయణరావు, రాందాస్ నాయక్, మధిర మాజి మార్కెట్ కమిటి ఛైర్మన్ వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సున్నం నాగమణి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ భాస్కర్ గౌడ్, ఇంకా ఖమ్మం ఎనిమిదో డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు, ఖమ్మం నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఏలూరి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీలకు 20శాతం రిజర్వేషన్ పెంచాలి

**- ఫిబ్రవరి 27, 28న మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహాసభలు**
**- పెరిగిన జనాభా దామాషా ప్రకారం ఎస్సీల రిజర్వేషన్లు 20శాతం ఇవ్వాలి**
**- ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్లను అమలు చేయాలి**
**- మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు యాతాకుల భాస్కర్ మాదిగ**

**ఖమ్మం/రఘునాథపాలెం, ఫిబ్రవరి 25(విజయం న్యూస్):**

ఈనెల 27, 28న ఖమ్మం ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగే మాదిగ హక్కుల దండోరా మూడవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు యాతాకుల భాస్కర్ మాదిగ , మాదిగ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ , ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగలు పిలుపునిచ్చారు . శనివారం ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆట-పాటలు, పోరాటాలు ఆత్మబలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి. పెరిగిన జనాభా దామాషా ప్రకారం ఎస్సీలకు 20 శాతం రిజర్వేషన్ పెంచాలి ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లను అమలు చేయాలి లిడ్ క్యాప్ భూములను సంరక్షించి లెదర్ పార్కులు అభివృద్ధి చేసి యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లు ప్రవేశపెట్టడమే కానీ అమలులో మాత్రం అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. హక్కుల సాధన కోసం ఈనెల 27, 28న జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు ఎస్సీ ఎస్టీలు బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా యువసేన అధ్యక్షులు గొల్లపల్లి నరేష్ కుమార్ మాదిగ, వైరా నియోజకవర్గ ఇంచార్జి సగ్గుర్తి కోటేశ్వరావు మాదిగ, ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జి కనకపుడి వీరస్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.






# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై రేగ హామీ

### కొత్తగూడెంలో ఇళ్ల స్థలాల కేటాయింపుకు కృషి
### ప్రభుత్వ విప్ రేగా కాంతారావును కలిసిన భద్రాచలం జర్నలిస్ట్ జేఏసీ ప్రతినిధులు
### ఏజెన్సీ జర్నలిస్టులకు న్యాయం చేయాలని వినతి

**(భద్రాచలం-విజయం న్యూస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు చర్యలు చేపడతానని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగ కాంతారావు భరోసా ఇచ్చారు. భద్రాచలం జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో శనివారం పినపాక నియోజకవర్గం కరకగూడెం గ్రామంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావుని కలిసి జర్నలిస్టుల స్థలాలకు సంబంధించిన సమస్యపై చర్చించి, వినతి పత్రం అందజేశారు.9.11.22 న సీఎంవో నుంచి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తీసుకొచ్చిన...143 సర్క్యులర్ అనుసరించి... కొత్తగూడెం 143 సర్వేలో జిల్లాలోని జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాల ప్రక్రియను వేగతరం చేసి... జిల్లావ్యాప్తంగా పనిచేస్తున్న అన్ని మండల విలేకరులకు ఇళ్ల స్థలాలు వచ్చేలా తమరు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన రేగ... ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి... జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.అవసరమైతే ఈ విషయం..మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ విప్ రేగాని కలిసిన వారిలో... భద్రాచలం జర్నలిస్టు జేఏసీ ప్రతినిధులు మొబగాపు ఆనంద్ కుమార్, తోటమల్ల బాలయోగి, కర్రా అనిల్ రెడ్డి, కాటా సత్యం, పూనెం ప్రదీప్, డి. రవికుమార్, గండేబోయిన వెంకటేశ్వర్లు, సాయి సంపత్ రెడ్డి పాల్గొన్నారు.